# అభిమాని పిలిచె

## An introduction to a Mega Fan




కందుకూరి రమేష్ బాబు

# అభిమాని పిలిచె

An introduction to a Mega Fan



కందుకూరి రమేష్ బాబు

ఈ జగత్తులో
బతికిన మనుషులందరి గురించి
ఓ లైబ్రరీ తెరవాలి.
అందులో మీ పరిచయ వ్యాసం
తప్పక ఉండాలి.

–సామాన్యశాస్త్రం

అభిమానిగా తనది ఇరవై ఆరేళ్ల కెరీర్ అంటాడు నూర్‌బాయ్. అయితే, ఒక్క పైసా కూడా చిరంజీవి వద్దనుంచి తీసుకోకుండా సేవానిరతిగల అభిమానిగా ఇతడు నెలకొల్పిన విలువల గురించి ఎంత మాట్లాడుకున్నా తరగదు.



## పరిచయ వ్యాసం

సికింద్రాబాద్‌లోని ఆల్ఫా హోటల్ పక్కనుంచి అర కిలోమీటరు నడిస్తే మోండా మార్కెట్. ఆ మార్కెట్ కూడలికి ఎడమవైపు ఉదయం తొమ్మిదింటినుంచి సాయంత్రం ఆరింటిదాకా సినీ నటుడు శత్రుఘ్నసిన్హాను పోలి ఉండే ఓ మనిషి కనిపిస్తాడు. అతడి పరిచయమే ఈ కథనం.

మీరతడ్ని పోల్చుకోకపోతే, ఆ పక్కనే పార్క్‌చేసి ఉన్న ఎపి10 ఎఎ921 నంబరు కెనెటిక్ నోవా బైక్ వద్దకు వెళ్లండి. ఆ ఎరుపురంగు బండిపై పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అని ఉంటుంది. చూసి, మీరు తల తిప్పేలోగా  చెరుకుబండి పక్కనుంచి చిరునవ్వుతో వచ్చి మిమ్మల్ని సంప్రదిస్తాడు. చెరుకురసం ఇచ్చి మరీ పలకరిస్తాడు.

అందరూ నూర్‌బాయ్ అని పిలుచుకునే ఈ నూర్ మహ్మద్(42) ఎత్తుగా, లావుగా ఉండే ఓ మెత్తటి మనిషి.

చెరుకుబండే అతడి జీవనాధారం.

ఈ ట్విన్ సిటీస్‌లో అంటే హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఇటువంటి 'ఇస్టీలు బండి' తన వద్ద కాకుండా ఓ రెండు మూడుంటాయి, అంటూ వివరించడం ప్రారంభిస్తాడు నూర్ మహ్మద్.

ఇంతలో కమ్మగా తీయగా నూర్‌బాయ్ చేతులమీద తయారైన చెరుకురసం మీ గొంతు దిగుతుందా, జేబులోంచి ఓ నాలుగు రూపాయలు చెల్లించండి. మరింత వివరంగా మాట్లాడుకుందాం.

2

చెరుకుబండి పక్కనే ఓ తమలపాకుల బడ్డీ ఉంటుంది. అది తన తండ్రి పీర్ మహ్మద్ తనకిచ్చిన ఏకైక ఆస్తి, అంటాడు నూర్‌బాయ్.

అయితే తన తండ్రి మరణించాడని, తన తల్లి యూసఫ్ బీ, శ్రీమతి అనీస్ ఫాతిమా, కూతుళ్లు నస్రీన్, నఫీసా, కొడుకు ఫర్వేజ్ మహ్మద్‌లు–ఇదీ అతడి కుటుంబం

అని చెబుతాడు. బాలంరాయిలోని తన చిన్ననాటి మిత్రుడి ఇంట్లో తామందరం నివసిస్తున్నామనీ చెబుతాడు.

ఇక అతడి ప్రవృత్తులు?

వాటి గురించి చెబితే అదొక సేవాదళం.

అవును, సేవా బలగం.

3

నూర్‌బాయ్ చిరంజీవి, పవణ్ కళ్యాణ్ ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్. పేరుకు మోండా మార్కెట్ కమిటీ అంటాడుగానీ జంటనగరాల్లో ముఖ్యంగా సికింద్రాబాద్‌లో తనదే పెద్ద అభిమాన సంఘం.

తన అభిమానాన్ని ఆయన కెరీర్ అని అంటాడు. ఒకటికాదు రెండుకాదు, అభిమానిగా తనది ఇరవై ఆరేళ్ల కెరీర్ అంటాడు. అయితే, ఒక్క పైసా కూడా చిరంజీవి వద్దనుంచి తీసుకోకుండా సేవానిరతిగల అభిమానిగా ఇతడు నెలకొల్పిన విలువల గురించి ఎంత మాట్లాడుకున్నా తరగదు. అదీ, విశేషం.

నిజమే. ఇతడు రక్తదానాలు, అన్నదానాలనే కాదు, సునామి వంటి విపత్తులు సంభవిస్తే డిసిఎం వ్యాన్లనిండా బియ్యం, పాలపొడి, కూరగాయలు, బట్టలతో ఎందరో ఆపన్నులను ఆదుకున్నాడు.

ఇలా అభిమాన సంఘం పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఒక విశేషమైతే, తన ప్రవృత్తి అయిన సేవారంగానికి వనరులను సేకరించుకునే తీరు మరో విశేషం.

4

నూర్‌బాయ్ సీజనల్ వ్యాపారాలు చేస్తాడు. సంక్రాంతి వస్తే పతంగులు, హోలీ వస్తే రంగులు, రాఖీ పౌర్ణమి వస్తే రాఖీలు, రంజాన్ వస్తే సేమియాలు, దీపావళి వస్తే పేనీలు; ఇలా నూర్‌బాయ్ ఆయా పండుగల సందర్భంలో తలమునకలై ఎంతో కొంత సంపాదిస్తాడు. అలా వచ్చిన డబ్బులు కూడబెట్టి వాటితోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాడు.

ఇలా, ఏడాదిగా సీజనల్ వ్యాపారాల ద్వారా సంపాదించిన డబ్బులకు తోడు ఫాన్స్ ఇచ్చే విరాళాలు కొంత, మిత్రులు అందించే తోడ్పాటు మరికొంత-ఇలా నూర్‌బాయ్ సేవాకార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగిపోతున్నాయి.

అన్నట్టు, నూర్‌బాయ్ గురించి మరో ముచ్చట చెబితేగానీ అతడి వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థం కాదు.

ఒక మిత్రుడు నూర్‌బాయ్‌ని మధ్యవర్తిగా వుంచి తీసుకున్న డబ్బులు ఎగవేశాడట. దాంతో ఆ రుణభారాన్ని తీర్చేందుకు నూర్‌బాయ్ సౌదీ అరేబియా వెళ్లి కొంతకాలం కుక్‌గా పనిచేసి వచ్చాడు. ఇవ్వాల్సిన డబ్బులు జమకాగానే అక్కడ్నుంచి వెనుదిరిగాడు.

మాటపోతుందనే ఇంత పని చేశాడట!

మరో సంగతి- సౌదీలో తమ యజమాని చెప్పాడని, నాలుగు టన్నుల గ్రానైట్ ఫలకాన్ని నలుగురు తలకెత్తుకుని హోటల్లోకి తీసుకొచ్చారట, ఒకసారి. అందులో ఇద్దరు భరించలేక చేతులెత్తేస్తే తానూ మరొకరు కలిసి ఆ బరువును పంటిబిగువున అదిమిపట్టి ఆ ఫలకాన్ని చేర్చాల్సిన స్థలానికి చేర్చారట.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=101**